# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 17-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:290 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## మలేసియా వెళ్లినట్లు మూడేళ్ల నాటకం

ఉన్నత చదువుల కోసం మలేసియా వెళ్తున్నానని తల్లిదండ్రులను నమ్మించిన ఓ యువతి, స్థానికంగానే ప్రియుడిని పెళ్లి చేసుకొని.. చివరకు అతనితో గొడవల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మదురైలో వెలుగుచూసింది. మూడేళ్లుగా తమ కుమార్తె విదేశాల్లో చదువుకుంటోందని భావిస్తున్న ఆ తల్లిదండ్రులకు, ఆమె ఆత్మహత్య చేసుకుందని తెలియడంతో కన్నీరుమున్నీరయ్యారు.

### హైదరాబాద్‌లో రామోజీ ఎక్సలెన్స్

# అవార్డుల ప్రదానం

- రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం... పక్కపక్కనే కూర్చుని నవ్వులు చిందించిన చంద్రబాబు, రేవంత్
- ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు జయంతి
- ఏడు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలు
- హాజరైన ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులు, తెలుగు రాష్ట్రాల సీఎంలు



**హైదరాబాద్,నవంబర్16.(నిజం చెపుతాం)**
ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపక అధినేత రామోజీరావు జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు మురళీమోహన్, బ్రహ్మానందం తదితరులు హాజరయ్యారు.జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, యూత్ ఐకాన్, మహిళా సాధికారత వంటి ఏడు రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఈ వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. రామోజీరావు స్ఫూర్తిని కొనసాగిస్తూ వివిధ రంగాల్లో అద్భుతమైన కృషి చేసిన వారిని ఈ పురస్కారాలతో సత్కరించనున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కపక్కనే ఆసీనులై నవ్వుతూ మాట్లాడుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరు నేతలు నవ్వులు చిందిస్తూ ముచ్చటించుకుంటున్న దృశ్యాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.



## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలి

**హైదరాబాద్,నవంబర్16.(నిజం చెపుతాం)**
రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తీక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు.హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



## తొలి టెస్టులో ఘోర పరాజయం

- డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్
- ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం
- 30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి

**నవంబర్16,(నిజం చెపుతాం)**
ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.



## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల

- ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ
- పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన
- రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్

**అమరావతి,నవంబర్16,(నిజం చెపుతాం)**
వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు.

### తెలంగాణ విద్యావ్యవస్థను

# పూర్తిగా మార్చాలి

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**





హైదరాబాద్: తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. మనం ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయాము, కానీ దాదాపు మొత్తం విద్యా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ నుండి స్వీకరించామని, ఏమీ మారలేదని తెలిపారు. కాబట్టి ఇవాళ తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ తరపున తాము ఒక విద్యా సదస్సును నిర్వహించామన్నారు. ఈ సదస్సులో విద్యా వ్యవస్థలో చేయవలసిన సమగ్ర మార్పుల గురించి చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇద్దరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారు.

### డెఫ్లంపిక్స్‌లో షూటర్ ధనుష్

# శ్రీకాంత్‌కు స్వర్ణం




టోక్యో: డెఫ్లంపిక్స్‌లో ఆదివారం జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో షూటర్ ధనుష్ శ్రీకాంత్ అద్భుతమైన ప్రదర్శనతో భారతదేశానికి తొలి పతకాన్ని అందించాడు, డెఫ్ ఫైనల్ వరల్డ్ రికార్డ్ స్కోరు 252.2తో స్వర్ణం సాధించాడు. 2022లో కాక్సియాస్ డో సుల్‌లో జరిగిన తన తొలి డెఫ్లింపిక్స్‌లో రెండు బంగారు పతకాలు గెలుచుకోవడం ద్వారా తక్షణ ముద్ర వేసిన 23 ఏళ్ల అతను మరోసారి మైదానంలో ఆధిపత్యం చెలాయించాడు. అతను 630.6తో అర్హత సాధించి, మరొక డెఫ్లింపిక్ రికార్డును సాధించాడు. డెఫ్లింపిక్స్, డెఫ్ ఫైనల్ ప్రపంచ రికార్డు రెండింటినీ బద్దలు కొట్టాడు.స్వదేశీయుడు మొహమ్మద్ ముర్తాజా వానియా 250.1 స్కోరుతో వన్-టూతో రజతం సాధించగా, దక్షిణ కొరియాకు చెందిన బేక్ సెయున్‌హాక్ 223.6 స్కోరుతో కాంస్యం గెలుచుకున్నాడు.



## రామోజీరావు ఒక మహనీయుడు

- రామోజీరావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన చంద్రబాబు
- నిష్పక్షపాత జర్నలిజానికి కొత్త ప్రమాణాలు నెలకొల్పారని ప్రశంస

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, స్వర్గీయ రామోజీరావు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు సేవలను స్మరించుకుంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. నిష్పక్షపాత జర్నలిజానికి రామోజీరావు నూతన ప్రమాణాలను నెలకొల్పారని చంద్రబాబు కొనియాడారు.

### పత్తి కొనుగోలు సంక్షోభంపై


# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం



హైదరాబాద్: రాష్ట్రంలో పత్తి కొనుగోలు సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం చేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉద్దేశపూర్వకంగా కొర్రీలు పెడుతోందని ఆరోపించారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు పరిమితి ఉండగా, దాన్ని ఏకంగా 7 క్వింటాళ్లకు తగ్గించడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు. జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులు చెబుతూ కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తే, మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ఆయన ప్రశ్నించారు. మరోవైపు జిన్నింగ్ మిల్లుల పైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి వలన జిన్నింగ్ మిల్లులు ఒకేసారి ప్రారంభం కాకపోవడం కూడా రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందని విమర్శించారు. ఇప్పటికీ పలు జిల్లాల్లో పత్తి కొనుగోలు ఆగిపోయిందని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిన్నింగ్ మిల్లుల కేటగిరీల విభజనను నిరసిస్తూ మరోవైపు రేపటి నుంచి జిన్నింగ్ మిల్లులు మరోసారి బందుకు పిలుపునిచ్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. నెల రోజుల్లో సీసీఐ కేవలం 1.12 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ సీజన్‌లో అంచనా వేసిన 28.29 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఇది అత్యంత స్వల్పమని ఎత్తి చూపారు.

## మరో అల్ప పీడనం

**ఏపీలో రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో భారీ వర్షాలు**



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో రాబోయే రెండు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ వర్షాలు కురవనున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడన ప్రభావంతో ప్రధానంగా దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

# జలాల్ పూర్ చెరువుకట్ట టెండర్ ఖరారు..!

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో**
**-11 నెలల క్రితమే నిధులు మంజూరు**
**-ఏడోసారికి ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు**
**-త్వరలో మొదలుకానున్న పనులు**



జలాల్‌పురం చెరువు మూలమలుపు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 16, (నిజం చెపుతాం) :- భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్ చెరువుకట్ట రక్షణ చర్యలు మొదలుకానున్నాయి.వారంరోజుల క్రితం ఏడోసారి టెండర్లు పిలువగా ఓ కాంట్రాక్టర్ పనులు దక్కించుకొని అగ్రిమెంట్ చేసుకున్నాడు.గత ఏడాది డిసెంబర్ 7న జలాల్ పూర్ చెరువుకట్ట మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లడంతో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కు చెందిన ఐదుగురు యువకులు జలసమాధి అయ్యారు.ఈ ఘటన జరిగిన వారం రోజుల్లోనే మరో కారు చెరువులో పడిపోయింది.గతంలోనూ పదులసంఖ్యలో ప్రమాదాలు జరిగి ప్రాణ,ఆస్తినష్టం జరిగింది.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి ఆర్అండ్ బీ శాఖ నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేయించారు.

**జాప్యానికి కారణాలు..**

చెరువుకట్ట పనులకు 11నెలల క్రితమే రూ. 20లక్షలు మంజూరయ్యాయి.ఆర్అండ్ బీ అధికారులు ఆరుదఫాలు టెండర్లు పిలువగా కాంట్రాక్టర్లు ఎవ్వరూముందుకు రాలేదు.ఏడోసారి ఓటెండర్లు పిలువగా ఓ కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నాడు.

**చేపట్టాల్సిన పనులు ఇవీ..**

వాహనాలు చెరువులో పడిపోకుండా ఉండేందుకు చెరువుకట్టకు ఇరువైపులా మెటల్ బారికేడ్లు,మూలమలుపుల వద్ద మెయిన్ రోడ్డుపై రంబుల్ స్ట్రిప్స్,రోడ్స్ స్టంట్,కాషన్ బోర్డులు,బ్లింకింగ్ లైట్లు తదితర పనులు చేపట్టాల్సి ఉంది.కాగా ప్రమాదాల నివారణకు రాచకొండ పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో తాత్కాలికంగా చర్యలతోనే సరిపెట్టారు.

**త్వరలో పనులు ప్రారంభిస్తాం..**

చెరువుకట్ట వద్ద రక్షణ చర్యల్లో భాగంగా వివిధ పనులు నిర్వహిపలుమార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాకరాకపోవడంతో పనుల్లో జాప్యం జరిగింది.వారంరోజుల క్రితమే టెండర్లు పూర్తయి అగ్రిమెంట్ పూర్తయ్యింది.త్వరగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ కు చెప్పాం.త్వరలో పనుల ప్రారంభం అవుతాయి..

**-సుగంధర్,ఆర్అండ్ బీడీఈ,యాదాద్రి భువనగిరి**

# మృతుని కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేత



**-దాతృత్వం చాటుకున్న పదవతరగతి మిత్రులు**

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 16 (నిజం చెపుతాం):-యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌసుకొండ గ్రామానికి చెందిన వంగూరి నాగేష్ ఇటీవల ఆనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.వంగూరి నాగేష్ తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2004-2005) సంవత్సరంలో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితుల బృందం,ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తమవంతు మానవతా సాయంగా,మిత్రులు అంతా కలిసి మొత్తం ₹ 50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించారు.ఆదివారం రోజున నాగేష్ ఇంటికి వెళ్లి, ఆర్థిక సహాయాన్ని నాగేష్ సతీమణి గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కొంగరి కిషోర్, నల్లగంటి ప్రకాష్, గుండ్ల మహేష్, బూడిద హరిక్రాంత్, బొంగు కిరణ్, కందుకూరి కిషన్, వంగూరి రమేష్, వరికుప్పల బాలకృష్ణ, పాండాల మల్లేష్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత





**- ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్16,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామానికి చెందిన వీరమల్ల వెంకటేష్ వృత్తిరీత్యా (కల్లుబండి) నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు అతని ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ అవ్వడం వల్ల తన యొక్క కాలు విరిగిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్,తక్షణమే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తమై బాధిత కుటుంబానికి ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో 30,000,ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ క్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర గొప్పది

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్**



రాజపేట,నవంబర్16(నిజంచెపుతాం) జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ జర్నలిస్టులందరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాది కాలం నుండి ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పని చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికలు, జర్నలిస్టులు కృషి చేస్తున్నారని అన్నారు. నేటి సమాజంలో పత్రికలు పెట్టుబడిదారీ వర్గాల చేతుల్లో బందీ అయిపోయి పక్షపాత ధోరణి పెరిగిపోయిందన్నారు. పత్రికల యాజమాన్యాల ఒత్తిడీలు, మరియు రాజకీయ నాయకుల బెదిరింపులతో జర్నలిస్టుల జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యాయని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు పోషించిన పాత్ర అమోఘమైందన్నారు. జర్నలిస్టులందరికీ స్వేచ్ఛగా పనిచేసే వెసులుబాటును యాజమాన్యాలు కల్పించాలన్నారు. సాంకేతిక మార్పులను జోడించి ప్రతి సంవత్సరం సీనియర్ జర్నలిస్టులతో జూనియర్ జర్నలిస్టులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేసి వృత్తిపరమైన మెలకువలు అందించాలన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలం జర్నలిజంలో పనిచేసిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పత్రికా రంగాలకు కూడా ప్రభుత్వాలు తగిన సహకారం అందించాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసమే "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం







**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి 9 నెంబర్ షెడ్యూల్లో వెంటనే పొందుపరచాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 16(నిజం చెపుతాం)రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు ఆదివారం రోజు ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లాలో,జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నియోజకవర్గ,మండల కేంద్రాల్లో,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యా,వైద్య,ఉద్యోగం,రాజకీయ రంగాల్లో మేమెంతో మాకు అంత వాటా కోసం రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం చేపట్టడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి,తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,అదేవిధంగా డిసెంబరు ఒకటవ తారీకు నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అవుతున్నందున ఆ పార్లమెంటు సమావేశంలో బీసీ బిల్లు గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చించాలి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాలతో చర్చలు జరిపి,రిజర్వేషన్ అయ్యేంతవరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలో హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వాకర్లను కలుస్తూ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని వాకర్లను కలిసి మాట్లాడి.. బీసీల రిజర్వేషన్ల అవసరం గురించి అందరితో ఈ సందర్భంగా మాట్లాడుతూ...పాదయాత్రను నిర్వహించారు. ఈ రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్,నియోజకవర్గం అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు భాస్కర్ నాయక్,శెట్టి బాలయ్య యాదవ్,ఇట్టబోయిన గోపాల్,పుట్ట వీరేష్ యాదవ్,కొత్త బాలరాజ్,ఓరుగంటి గోపాల్,దరిపల్లి ప్రవీణ్ కుమార్,గుమడేల్లి రమేష్,పూర్ణచందర్, సిరికొండ శివకుమార్, బాలరాజ్,గట్టికొప్పుల శ్రీనివాస్,కడెం సత్యం, తదితరు బీసీ నాయకులు,వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్‌కు ఘనంగా సన్మానం



చౌటుప్పల్,నవంబర్16(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రం లోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు మరియు,భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో బోరు వేయించారు.అలాగే దేవాలయం ముందు షెడ్డుకు విరాళంగా ధనరూపేన సహకారం అందించినందుకు దేవాలయ కమిటీ సభ్యులచే ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నాగిల్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,కోశాధికారి ఎలుకరాజు నాగరాజు,ఉపాధ్యక్షులు ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్,తోర్పునూరి నరసింహ గౌడ్,గట్టు పవన్,నకిరేకంటి శ్రీశైలం,చెవగోని మహేష్ గౌడ్,ఉదరి యాదయ్య,జక్కర్తి శేఖర్,ఉదరి మారయ్య,దేవాలయ గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్,సలహాదారులు అన్నమోని గోవిందరాజు,ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ పి.సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం





చౌటుప్పల్,నవంబర్16(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు లో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు నిత్య అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. 7వ రోజైన ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉష్కాగుల వెంకటేష్ గౌడ్-కావ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమారుడు ఉష్కాగుల మణి కుమార్ గౌడ్ లు నిర్వహించారు.అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రుతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్,బందరపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్ ఉషగుల శ్రీశైలం గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసమే “రన్ ఫర్ సోషల్ జస్టిస్” కార్యక్రమం

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి 9 నెంబర్ షెడ్యూల్లో వెంటనే పొందుపరచాలి**

మునుగోడు నవంబర్ 16 (నిజం న్యూస్): రాష్ట్ర బీసీలకు 42 శాతం విద్య ఉద్యోగం రాజకీయ లలో చట్టబద్ధత కల్పించాలని బిసి జేఏసీ వర్కింగ్ పిలుపుమేరకు ఆదివారం ఉదయం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి చౌటుప్పల్ రోడ్డు హైస్కూల్ నల్లగొండ రోడ్డు మార్కెట్ యాడ్ వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బూడిది లింగయ్య యాదవ్, మునుగోడు మండల అధ్యక్షులు గుంటూజూ వెంకటాచారి, సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాసం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆరేళ్ల సైదులు, పర్వతం గోవర్ధన్, దొరమామిడి యాదప్ప, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...






# కొత్త ప్రెస్ క్లబ్ అసోసియేషన్‌ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల నవంబర్ 16, (నిజం చెపుతాం) పత్రికారంగం ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే వేదిక: ఎమ్మెల్యే వ్యాఖ్యలుమీడియా బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది జడ్చర్లలో కొత్త ప్రెస్ క్లబ్ అసోసియేషన్‌ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కేంద్రంలో నూతనంగా స్థాపించబడిన ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆదివారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ క్లబ్‌ను ఘనంగా ప్రారంభించి, జర్నలిజం రంగానికి సంబంధించిన పలు అంశాలపై విలువైన సూచనలు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమని, సమాజ అభివృద్ధికి పత్రికా రంగం మరింత బలపడాలని ప్రభుత్వంగా అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. నిజానిజాలు ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు అపారమైన సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పడటం పత్రికా రంగానికి కొత్త దిశను చూపుతుందని, జర్నలిస్టులు కలిసి పనిచేసేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు పారదర్శకంగా వెలుగులోకి రావడంలో మీడియా కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణ సాక్షి రిపోర్టర్ శశిధర్ రెడ్డి టీవీ9 రిపోర్టర్ లక్ష్మణ్ కుమార్ జీ న్యూస్ రిపోర్టర్ శశికాంత్ మానే వెలుగు రిపోర్టర్ పాలాది సందీప్ కుమార్ విశాలాంధ్ర పత్రికా విలేకరి తాంబూలం శ్రీనివాస్ ఈటీవీ రిపోర్టర్ శేఖర్ ఓం న్యూస్ రిపోర్టర్ కిరణ్ కుమార్ ఉర్దూ పత్రిక రిపోర్టర్ అబ్దుల్ సత్తార్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వృత్తిదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం





ఆలేరు నవంబర్ 16 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టి.ఆర్.కే.ఎస్) మండల అధ్యక్షుడు ఆలేరు గంగాదారి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగదారి పరమేశ్వర్ అధ్యక్షతన ఆలేరు మండల కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం బలోపేతం కోసం ప్రతి గ్రామ శాఖ నుంచి సభ్యుల భాగస్వామ్యం మరింత పెరగాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రతి కులవృత్తిదారుడికి చేరేలా కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారం కోసం జిల్లా నాయకత్వంతో కలిసి కట్టుబడి పనిచేస్తామని వెల్లడించారు.యువత సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ,అసోసియేట్ అధ్యక్షుడు కోరుటూరి బాలరాజు,మీడియా విభాగం కోరుటూరు ఉపేందర్,రాజకీయ విభాగం కోరుటూరు సతీష్,మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,కొరుటూరీ నరసింహులు,గంగాధరి ఇస్తారి,గంగాధరి సాయికిరణ్,గంగాధరి సత్తయ్య,సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

జడ్చర్ల నవంబర్ 16, (నిజం చెపుతాం) ఈద్గాన్ పల్లి కి భారీ వరం: 46 కోట్ల ఏటీసీ ట్రైనింగ్ సెంటర్ మంజూరుజడ్చర్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.200 కోట్ల ఆర్ అండ్ బి రోడ్ల మంజూరుప్రజా ప్రభుత్వంలోనే వేగవంతమైన అభివృద్ధి: 22 సబ్‌స్టేషన్లు, 132 కె.వి సబ్‌స్టేషన్ ఆమోదంగ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు %-% వచ్చే సంవత్సరం మరిన్ని ఇళు ఇచ్చే హామీ ఈద్గాన్ పల్లి లో ఇందిరమ్మ ఇల్లు, 26 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిరాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు మరియు రూ.26 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనిరుపేదల గృహ కలలను నిజం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సిద్ధాంతంతో ఈద్గాన్పల్లిలో 15 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం గ్రామంలో మరిన్ని ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వ స్థాయిలో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆమోదం పొందినట్లు వివరించారు. గ్రామానికి 46 కోట్ల రూపాయల వ్యయంతో ఏ టి సి ట్రైనింగ్ సెంటర్ మంజూరు కావడం గ్రామాభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి విషయాన్ని ప్రస్తావిస్తూ ఇప్పటివరకు దాదాపు రూ.200 కోట్ల విలువైన ఆర్ అండ్ బి రోడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో 10 ఏళ్లలో 35 సబ్‌స్టేషన్లు మాత్రమే మంజూరు అయితే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 22 సబ్‌స్టేషన్లతో పాటు ఒక 132 కెవి సబ్‌స్టేషన్ మంజూరు కావడం అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలేకరులకు సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల నవంబర్ 16, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణం అంబేద్కర్ కళాభవనం వద్ద గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల డిజిటల్ మీడియా ప్రతినిధులకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి ....మీడియా మిత్రులను సన్మానించి జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోనియో ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్ చారి రంగనాయకుల దేవాలయ చైర్మన్ రామ్ రెడ్డి జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య 3%% టివి ఛానల్ ప్రతినిధి కడమంచి చెన్నయ్య వి నైన్ న్యూస్ సీఈఓ మక్సుద్ అలీ స్ఫూర్తి న్యూస్ విలేకరి సయ్యద్ ఫరూక్ నిజం చెపుతాం విలేకరి వినయ్ కుమార్ ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి రాజేష్ సతీస్ కిషన్ నరసింహ ఉప్మా దిన్ ఇతర డిజిటల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు





# తీవ్ర అనారోగ్య పరిస్థితి ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

సంస్థాన్ నారాయణపురం,నవంబర్16,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రాపర్తి సురేష్ గౌడ్, నిరుపేద కుటుంబం వృత్తిరీత్యా వెల్డింగ్ షాపులో పని చేస్తాడు.ఆదివారం తెల్లవారుజామున తీవ్ర అనారోగ్యానికి గురై చలనం లేకుండా ఉండడంతో హైదరాబాద్ కొత్తపేటలోని ఓజోన్ ఆస్పత్రి,లో చేర్పించగా తలలో రక్తం గడ్డ కట్టిందని చికిత్స కోసం ఐసీయూలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన రాపర్తి సురేష్ గౌడ్ పరిస్థితి రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితి కావున వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు ముందుకొచ్చి ఆర్థిక సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



# బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మదీక్ష కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ధర్మదీక్ష గురించి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ ధర్మదీక్ష కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య జిల్లా సగర సంగం అధ్యక్షులు ప్రనిల్ చందర్ బీసీ మేధావులు విద్యార్థులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# యువతలో క్రమశిక్షణ-ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే మార్షల్ ఆర్ట్స్‌కు ఎమ్మెల్యే ప్రోత్సాహం

జడ్చర్ల నవంబర్ 16, (నిజం చెపుతాం) జడ్చర్లలో భవ్యంగా జరిగిన కరాటే లీగ్%-%2025కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిజడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ కరాటే లీగ్ %-% 2025 కార్యక్రమానికి ఆదివారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కరాటే లిగ్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ... సంస్థలు నిర్వహిస్తున్న ఇలా యువత సామర్థ్యాలను వెలికితీసే క్రీడా కార్యక్రమాలు, ముఖ్యంగా మార్షల్ ఆర్ట్స్ వంటి శారీరక - మానసిక శక్తిని పెంపొందించే శిక్షణలు విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. కరాటే యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన క్రీడ అని చెప్పారు. ప్రజా ప్రభుత్వంగా క్రీడల అభివృద్ధికి సమగ్ర ప్రోత్సాహం అందిస్తున్నామని, ప్రతి ప్రతిభను గుర్తించి ముందుకు తేవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జడ్చర్లలో క్రీడా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి యువతకు మంచి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారుకార్యక్రమంలో పాల్గొన్న చిన్న పిల్లలు, విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు.



# డబల్ బెడ్ రూమ్ పంపిణీ చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి తప్పదు




**- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు.**

**- మూడో రోజుకు చేరిన రిలే దీక్షలు సందర్భంగా.**

తొర్రూరు నవంబర్ 16(నిజం చెప్పుతాం)డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో పేదల ఆగ్రహంతో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం రోజు తోరూర్ మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర మూడవరోజు రిలే దీక్షలను బందు సాయిలు పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన రిలే దీక్షలను ఉద్దేశించి సాయిలు మాట్లాడుతూ, గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా పేదలు ఓట్లు వేసి గెలిపించారని, పేదలు ఓట్లేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఈసందర్భంగా గుర్తుకు చేశారు. అధికారం వచ్చిన తర్వాత ఓట్లేసినటువంటి పేదలను మర్చిపోవడం చాలా దుర్మార్గమని వారు ఈ సందర్భంగా వారు అన్నారు. రాష్ట్రంలో మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పేదలు ఎర్రజెండా పార్టీలు మద్దతు తెలియజేస్తూనే గెలిచారని వీరందరి మద్దతు లేకుండా గెలవలేదని వారు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని, కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పేదల ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందని వారి సందర్భంగా గుర్తుకు చేశారు.మా మద్దతులతో గెలిచినటువంటి పార్టీలు ,గెలిచి గద్దనెక్కిన తర్వాత పేదలను మర్చిపోవడం విడ్డూరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన పేదలకు ఇండ్లు పంచి తన సవిల్ చిద్ధశుద్ధిని చాటుకోవాలని వారు సందర్భంగా సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి పేదల ఆదరాభిమానాలు పొందాలని వారు అన్నారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే సంబంధిత అధికారులు దీక్ష శిబిరం దగ్గరికి వచ్చి ఒక స్పష్టమైన హామీ ఇచ్చి, పేదలకు 0 ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంపిణీ చేయకపోతే పేదలు తిరగబడే రోజులు వస్తాయని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనక దర్గయ్య, శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆమీర్, పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ, వరలక్ష్మి, శ్రీలత, అమీనా, షమీనా, రాధా, వసంత, రేణుక, గద్దల మంజుల, లక్ష్మి, భాగ్య,, గౌసియా, కవిత, మంజుల, సౌజన్య, సంపూర్ణ ధర్మయ్య, కృష్ణ, నరేష్, రేవూరి శ్రీను, గడ్డల సాయిలు, మల్లయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక వన మాసోత్సవములో పద్మశాలీల వనభోజనాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 నిజం చెబుతాం కార్తీక వన మహోత్సవంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం కన్వీనర్ పాషికంటి మల్లేష్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాచారంలోని పద్మశాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కలిసి భోజనాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ జయరాజ్ పద్మనాభం సదానందం చందు రఘు రాజు నర్సింగరావు నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కలసిన బిఆర్ఎస్ నేతలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 నిజం చెబుతాం చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసం లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు అనంతరం చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలలోని సంక్షేమం అభివృద్ధి పార్టీ కార్యకలాపాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ చిల్కానగర్ డివిజన్ ను అభివృద్ధిలో పథం లో మరింత ముందుకు నడిపిస్తానని కాలనీల్లో ఎలాంటి అసౌకర్యాలున్నా నా దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే సాల్వ్ చేస్తానని మీరు నిత్యం ప్రజలతో మమేకం కావాలని డివిజన్ నాయకులకు ఆదేశించారు అలాగే చిల్కానగర్ డివిజన్ లో అతి త్వరలో పార్టీ నూతన అధ్యక్షుని కూడా ఎన్నుకుందామని అందరం కలసి పనిచేయాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పార్కుల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**- నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 నిజం చెపుతాం చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్ లో, ఫ్రీడమ్ పార్కులో నార్త్ కళ్యాణ్ పూరి పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ విభాగమ అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ ఫ్రీడమ్ పార్కులో గజబు చుట్టూ ఫ్లోరింగ్ పనులను, ఫ్రీడమ్ పార్కులో నూతన బోర్ ఏర్పాటు మొదలగు పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ విభాగం అధికారులను ఆదేశించడం జరిగింది. నార్త్ కళ్యాణ్ పూరి లోని పార్కులో స్ట్రీట్ లైట్స్ కి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను అన్నిటిని వెంటనే తొలగించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ఓంకార్ సింగ్ వేణుగోపాల్ రెడ్డి హార్టికల్చర్ విభాగమ్ అధికారులు బాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఫోటో బాలు,జగన్ శ్యామ్ బంటి గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు

# మహా చండీ హెూమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 నిజం చెబుతాం ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల శ్రీ బాల ఆంజనేయ రామలింగేశ్వర స్వామి ఆలయం లో జరిగిన మహా చండీ హెూమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దూదేకుల సంఘానికి కమ్యూనిటీ సెంటర్

**-.ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్16 నిజంగా చెబుతాం ఉప్పల్లోని దూదేకుల సంఘానికి గొప్ప గౌరవం దక్కింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి కృషితో దూదేకుల వారి కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ సెంటర్ను ఏర్పాటు చేయించారు. సుమారు రూ.7 కోట్ల విలువ చేసే 400 గజాల స్థలంలో మరో రూ.కోటిన్నర వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని చేయించారు. సోమవారం ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులకు, వారి కుటుంబాలకు కమ్యూనిటీ సెంటర్ను అధికారికంగా అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యులు పరమేశ్వర్రెడ్డిని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఘనంగా సత్కరించారు అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి:పరమేశ్వర్రెడ్డిఎలాంటి సమస్యలున్నా, ఏదైనా అభివృద్ధి, సంక్షేమానికి సంబంధిత అంశాలున్నా నా దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి సహకారం, స్థానిక కార్పొరేటర్ రజితాపరమేశ్వర్రెడ్డి కృషితోనే కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వచ్చిందన్నారు. మీ అందరి కోసం నేను, కార్పొరేటర్ గారు అన్ని వేళలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నాగుర్ బాషా,అల్లా భాషా నడిపి మౌలానా పీరంబి,చిన్న మస్తాన్,ఖాజా మౌలానా,సిద్ధయ్య,సిద్ధమ్మ,బక్క పీరయ్య,ఉసేన్,చిన్న మౌలానా,కె ఎన్ పీరయ్య మబ్బు రహమతుల్లా ఎండి హుస్సేన్,ఖాజా భాషా,పకీరయ్య,బాల పీరమ్మ,నవీసాహబ్,రసూల్,నడిపి పేరయ్య,సీను,ఏసి సీను,అదంబి,మౌళ్లబి,ఎండి రఫిక్,డీసీఎం భాషా,డి దస్తగిరి,ఎన్ భాషా,కాసిం కొత్తపల్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రామకృష్ణ ఆకారపు అరుణ్ ఈగ ఆంజనేయులు సల్లా ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడుగా నేమూరీ మహేష్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 నిజం చెబుతాం చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా నేమూరీ మహేష్ గౌడ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం సిరి గార్డెన్ లో జరిగిన సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో ప్రకటించడం జరిగిందీ





# సిఎంఆర్ చెక్కులు పంపిణీ

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



ఇచ్చోడ నవంబర్ 16,(నిజం చెపుతాం):నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఇచ్చోడ మండలం అడేగామ(కే) గ్రామానికి చెందిన దర్శనాల ఉష అంన్నకు 29,500 రూపాయలు. అలాగే ఇచ్చోడ రంజాన్ పూర్ కాలానికి చెందిన జహేరియా బేగం లకు 15 వేల రూపాయల చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ గడిగే సుభాష్ తదితరులు

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ నవంబర్ 16(నిజం న్యూస్, ప్రతినిధి ):ఈ రోజు నేరడిగొండ మండలంలోని తమ నివాసంలో బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన అనిల్ జాదవ్ అభిమాని కొత్వాల్ అజయ్ అమ్మ చందా బాయి కి మంజూరైన ఒక్క లక్ష డెబ్బై ఐదు వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తమ చేతుల మీదుగా అందించారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.

# ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కలిసిన మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు

**- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, కేస్లాపూర్ ఆలయ అభివృద్ధి, వచ్చే గ్రామ స్థాయి ఎన్నికలపై చర్చ**



ఇచ్చోడ నవంబర్ 16,(నిజం చెపుతాం)బీ తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్ లో ఆయన చాంబర్లో మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని, అదేవిధంగా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో ఉన్న నాగోబా ఆలయ అభివృద్ధి పై ఆయన తో చర్చించారు. వచ్చే గ్రామ స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం రచించాల్సిన వ్యూహాలపై మాజీ ఎమ్మెల్లే ఆత్రం సక్కు తో కలిసి వేం నరేందర్ రెడ్డి తో చర్చించారు. తర్వాత జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరావేయడంతో వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపాము అని ఆయన అన్నారు.

# కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనాలు

**- వినాయక నగర్ భక్తుల భక్తి శ్రద్ధతో నిర్వహణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, నవంబర్ 16: నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వినాయక నగర్ లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వినాయక నగర్ ప్రాంతంలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అనంతరం సంప్రదాయంగా భోజనాలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది.కార్తీక మాసం పవిత్రమంటూ పురాణాలు చెప్పినట్లే, ఈ సందర్భంగా ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం శాస్త్రానుసారం అత్యంత శ్రేయస్కరమని పెద్దలు తెలిపారు. స్థానిక పండితులు మాట్లాడుతూఉసిరి చెట్టులో దేవతా తత్త్వం నిత్యం వుండి, ఈ మాసంలో పూజ, దీపారాధన చేస్తే అనేక రెట్లు పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. వినాయక నగర్ మహిళలు వంటవండి, ప్రసాదం తయారు చేసి, ఉసిరి చెట్టు చుట్టూ దీపాలు వెలిగించి, అందరూ కలిసి భోజనం చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చెట్టు నీడలో కూర్చొని భోజనం చేయడం ఆనందాన్నిచ్చిన కాకుండా, సామాజిక ఐక్యతను కూడా పెంపొందించిందని భక్తులు పేర్కొన్నారు.ఆరోగ్యపరంగా కూడా ఉసిరి చెట్టు ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉసిరి పండులోని ఔషధ గుణాలు శరీరానికి రోగనిరోధక శక్తిని అందిస్తాయి. చెట్టు చుట్టూ ఉన్న పవిత్ర వాతావరణం కార్తీక మాసంలో పూజలకి మరింత శోభను తెస్తుందని పెద్దలు వివరించారు.కార్తీక మాసం ముగిసే వరకూ వినాయక నగర్ భక్తులు ప్రతిరోజూ దీపార్థనలు, పూజలు,చేస్తామని తెలిపారు.

# రెడ్డిరాజుల చైతన్య శివప్రసాద్ పంచకట్టు- ప్రణీత ఓణీల అలంకరణ వేడుక



**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న 'నిజం తెలుగు'దినపత్రిక జిల్లా బ్యూరో సత్యనారాయణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అశ్వాపురం నవంబర్ 16 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో శుభసందర్భంగా నిర్వహించిన రెడ్డి రాజుల చైతన్య శివప్రసాద్ పంచకట్టు వేడుక ఆధ్యాత్మికోత్సాహంతో, సంప్రదాయ సాంస్కృతిక రీతులతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ప్రణీత ఒణీల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ వేదికను రంగురంగుల పూలతో, సంప్రదాయ అలంకరణలతో అలంకరించగా, పెద్ద సంఖ్యలో స్థానికులు, ఆప్తులు బంధువులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో 'నిజం తెలుగు' దినపత్రిక జిల్లా బ్యూరో సత్యనారాయణ ప్రత్యేక అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయాలను సంరక్షించే ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమ నిర్వాహకులు అతిథులకు సాంప్రదాయ ఆయువేద్యలతో స్వాగతం పలికి, పంచకట్టు వేడుకను ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి రవీందర్ నరేష్ వెంకటేశ్వర్లు నాగేంద్రబాబు సైదులు వెంకన్న మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆసుపత్రి నీ ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ మరియు మాజీ మంత్రి జోగు రామన్న



నేరడిగొండ నవంబర్ 16 నిజం న్యూస్ ప్రతినిధి : ఆదిలాబాద్ పట్టణం కేంద్రంలో నూతనంగా నిర్మించ బడిన దిలీప్ రెడ్డి ఆసుపత్రిని ఈరోజు ప్రారంభించిన ముఖ్యాతిధులు బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేఅనీల్ జాదవ్ మరియు లిమాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రి ఏర్పాటవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. వీరితో పాటు బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం పత్రిక విలేకరులకు నెల నెల గౌరవ వేతనం ఇవ్వాలి



గరిడేపల్లి నవంబర్ 16 (నిజం చెపుతాం) జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్రికా విలేకరులు దశాబ్దాలుగా పనిచేస్తున్న జీతం లేని సమయం మంటూ లేని సేవ చేస్తూ నిత్యం ప్రజా సేవలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి ప్రభుత్వ పథకాలు సేవలను ప్రజలకు అందిస్తూ వారధిగా పనిచేస్తున్న పత్రిక విలేకరులకు వారి జీవన భృతికి నెల నెల గౌరవ వేతనంగా విలేకరులకు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న విలేకరులను గుర్తించి బీహార్ రాష్ట్రం లో విలేకరులకు నెలకు 16000 గౌరవ వేతమిస్తున్నందున మన రాష్ట్ర ప్రభుత్వం కూడా విలేకరులందరికీ గౌరవ వేతనం ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు తాటికొండ లక్ష్మణ్, గుంటూరు రాము, కృష్ణారావు, గోరంట్ల శ్రీనివాస్‌జి .విజయ్, గుడు గుంట్ల బిక్షం, టి లక్ష్మారెడ్డి, ఎం రామ్ రెడ్డి, ఎల్ ఉపేందర్, ఎస్.కె అబ్దుల్ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీ



కేశంపేట నవంబర్ 16 (నిజం చెపుతాం కేశంపేట మండల కేంద్రంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు,

ఎంపీ డికె అరుణమ్మ కేశంపేట గ్రామానికి 2.50 రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన హైమస్ట్ లైట్ లు మంజూరు చేసారు అని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీ మతి డీకే అరుణమ్మ కి ప్రత్యక్షంగా సహకరించిన దుష్యంత్ రెడ్డి కి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కేశంపేట మండలనికి మొత్తం 13 గ్రామాలకు 13 హైమస్ట్ లైట్ లకు 32లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు అందులో భాగంగా కేశంపేట గ్రామనికి గాను రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక గ్రామలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు ముఖ్యంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో గ్రామ అభివృద్ధికి ఎంపీ డీకే అరుణమ్మ కృషి చేస్తానన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ



పాలేరు నేలకొండపల్లి నవంబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో మురుగన్ , కేకే గురుస్వామి ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపం నందు అయ్యప్పస్వామి ఇరుముడి పూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. 41 రోజులు దీక్ష పూర్తిచేసి అయ్యప్పస్వాములు శబరిమలై అయ్యపస్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గుండా బ్రహ్మం, రాధాకృష్ణ, ఉపేందర్, భక్తులు, అయ్యప్ప స్వాములు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు మధుసూదన్ రావుకు సన్మానం సభ




కాకినాడ, నవంబర్ 16 (నిజం ప్రతినిధి): పవిత్ర కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తంగిశెట్టి మధుసూదన్ రావు ను కాపు సద్భావన సంగం సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మసుదన్ రావు మాట్లాడుతూ తనకు 84 సంవత్సరాలని పాత్రికేయు రంగంలో సుమారుగా 62 సంవత్సరాల క్రితం తన ప్రస్థానం ప్రారంభించారని అప్పటికీ ఇప్పటికీ విలువలతో కూడిన పాత్రికే రంగానికి కట్టుబడి పనిచేస్తున్నానని ఈ వృత్తి తనకు చాలా సంతృప్తినిచ్చిందని తెలిపారు.

# సుభాష్ అనే నేను-పాలకునిగా కాదు.. సేవకునిలా ఉంటా-మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం)చల్లా శ్రీనివాస్...జిల్లా బ్యూరో...నవంబర్ 16.. నిజం చెపుతాం న్యూస్...సుభాష్ అనే తాను.. జీవించి ఉన్నంతవరకు జాతిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని, అలాగే రాష్ట్ర ప్రజలకు ఏ కష్టం కలిగినా ముందు ఉంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భరోసా నిచ్చారు. ఆదివారం అమలాపురంలోని సత్తెమ్మ తల్లి ఆలయం ఆవరణలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల 4 వ శెట్టిబలిజ వన కార్తీక సమారాధన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సుభాష్ పాల్గొని సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల్లో ఉన్న శెట్టిబలిజలను ఒకే వేదికగా తీసుకొచ్చి వారిలో ఐక్యత నింపే ఉద్దేశంతో, ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి లక్షలాదిగా తరలి వచ్చిన కుటుంబ సభ్యులను చూసి మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ చైతన్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన అశేష జన సందోహంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోలాహలంగా, పండుగ వాతావరణంలా మారింది. యువత కేరింతలు, బాణా సంచాలతో సభా ప్రాంగణం అంతా జాతర వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తమపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడితే జాతి సభ్యులు కొండంత అండగా నిలబడి ఓదార్పునిచ్చారన్నారు. జాతి అండ, కొండంత బలం చూసి దిగివచ్చిన గత ప్రభుత్వం కేసులు ఎత్తివేసిందన్నారు. జాతి ప్రజలు శాసించే వారిగా ఉండాలి కానీ.. యాచించే వారిగా కాదన్నారు. అన్యాయంగా కేసుల్లో ఇరికించి బాధల్లో ఉన్న తన పక్షాన నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. తన జీవితం ప్రజాసేవకేనని, ఈ అధికారం ప్రజల రుణం తీర్చుకునేందుకేనని అన్నారు. గత ప్రభుత్వ అక్రమ కేసుల నుంచే ఈ ఆత్మీయ కలయిక, శెట్టి బలిజ యాక్షన్ ఫోర్స్ స్థాపన జరిగిందన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే తమ సహాయ, సహకారాలు ఉంటాయని ప్రకటించారు. శెట్టిబలిజల వన సమారాధనను ఒక పండుగలా నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, శెట్టి బలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి కోసం మంత్రి సుభాష్ చేస్తున్న సేవలను కీర్తించారు. ఆనాడు శెట్టిబలిజల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి, కుడుపూడి సూర్యనారాయణ వంటి మహనీయులు కృషి చేయగా వారి బాటలో ఈ తరం శెట్టిబలిజ జాతి ముద్దుబిడ్డ మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. శెట్టిబలిజలకు రాజ్యాధికారం దిశగా కృషి జరుపుతామని అన్నారు. తొలుత శెట్టిబలిజ జాతి పితామహుడు కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూజా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ ఆత్మీయ సమ్మేళనం ఆధ్యాంతం కోలాహలంగా జరిగింది. తొలుత మంత్రి సుభాష్ ను అమలాపురం మెయిన్ రోడ్డు మీదుగా భారీ ఊరేగింపుతో, బాణా సంచాలతో ఘనంగా సభా వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు సంఘ నాయకులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కూడిపూడి సూర్య నారాయణరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, సివిల్ సప్లై డైరెక్టర్ కడలి ఈశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, మట్టపర్తి నాగేంద్ర, చొల్లగి వెంకటరమణ, తదితరులు పాల్గొని మాట్లాడారు.



# పేదోడు అడవిలో కర్ర కొట్టినా కేసు







- ఇసుక ర్యాంపులకు మాత్రం సకల సౌకర్యాలు!
- అడవి నుండి కిలోమీటర్ల దూరం వరకూ ఇసుక ర్యాంపులకు రహదారి నిర్మాణం
- చెట్లను నరికి భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణం
- అంతా అధికారుల కనుసన్నల్లోనే
- కలెక్టర్ ఆదేశాలకే రోడ్లు వేస్తున్నాం" అంటున్న ఫారెస్ట్ అధికారులు,




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు నవంబర్ 16 (నిజం చెపుతాం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో ఇసుక ర్యాంపుల నిర్వాహకులు రోజు రోజుకు కొత్త కొత్త మార్గాల్లో ముందుకు సాగుతున్నారు. లాభం కోసం ఏం చేసినా ఒకే అన్నట్టుగా వ్యవహరిస్తూ, అధికారుల పూర్తి సహకారంతో అడవుల్లో రహదారుల నిర్మాణానికి ముందు సాగుతున్నారుపేదవాడు అడవిలో చిన్న గుడిసె కట్టినా, కొమ్మ కొట్టిన వెంటనే కేసులు కట్టే ఫారెస్ట్ అధికారులు%ా% ఇసుక ర్యాంపుల కోసం అడవిని చీల్చి రోడ్లు వేస్తే మాత్రం కళ్లుమూసుకుని చూస్తున్నట్టు కనిపిస్తున్నారు. కొన్నిచోట్లైతే అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తూ పనులు సాగుతున్నాయన్న మాట ప్రజల్లో చర్చనీయాంశమైంది.చినరావి గూడెం అటవీ ప్రాంతం నుండి గుట్ట మల్లారం వరకు కిలోమీటర్ల మేర ఇసుక లారీలు వెళ్లేలా డబుల్ రోడ్లు వేస్తున్నారు. ఈ పనిలో అనేక చెట్లను జెసిబి లతో నేలమట్టం చేస్తుండగా, అటవీ శాఖ మాత్రం "మాకు సంబంధం లేదు" అన్నట్టుగా పక్కన నిలబడుతోంది.సామాన్యులకు అడవిలో చిన్న నిర్మాణం కోసమే వంద నిబంధనలు విధించే ప్రభుత్వం%ా% ధనవంతుల, కాంట్రాక్టర్ల వ్యాపారాల కోసం అడవిని నాశనం చేస్తుంటే మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు ఎత్తి చూపుతున్నారు. ఇసుక కాంట్రాక్టర్లకు ఉన్న అధికార అండ ఎంత పెద్దదోపగలే రోడ్లు వేయిస్తూ అడవిని నరికి నాశనం చేస్తున్న తీరు చూస్తే అర్థమవుతోంది. చిన్నవారిపైనేనని పెద్దవారి పైన ఉండదని మండిపడుతున్నారు ఫారెస్ట్ అధికారులపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవి రక్షణలో మణుగూరులో ద్వంద్వ విధానం నడుస్తోందని మండిపడుతున్న ప్రజలు, వెంటనే అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ అనధికార నిర్మాణాలను ఆపాలని, అడవులను కాపాడాలని కోరుతున్నారు.

# మురికి కాలువల నిర్మాణం, నిర్వహణ లేక సరిగా లేక దోమల బెడదతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

## - కొండమడుగు నర్సింహా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 16(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో అన్ని వార్డులలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడం,నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో చెత్తాచెదారం పెరుకపోయి దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు. ఆదివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డులలో ఉన్న ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ...వార్డులో మురికి కాలువ ఉన్న దానిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం గడ్డిని తీసేయకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు పెద్ద ఎత్తున రోగాల బారిన బడి డెంగ్యూ లాంటి జ్వరాలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో మురికి కాలువలు,సిసి రోడ్లు,వీధిలైట్లు,ప్రజల తక్షణ మౌలిక సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించాలని,ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా గ్రామంలో ఎక్కడికక్కడ పేరుకపోయినా చెత్తను,గడ్డిని తొలగించాలని నర్సింహ డిమాండ్ చేసినారు.ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్,సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,శాఖ కార్యదర్శి జనగామ ఏదునూరి వెంకటేష్,నాయకులు బొల్లెపల్లి స్వామి,గంగాదరి బాన్ ప్రకాష్,ప్రజలు పిట్టల ప్రమీల,పిట్టల కమలమ్మ, పిట్టల భాగ్యమ్మ,భోగ భావాన్ని ,ఏదునూరి వసంత,భోగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం ప్రాజెక్ట్ లో ముంపుకు గురవుతున్న లప్ప నాయక్ తండా ప్రజలకు ప్లాట్స్ పంపిణీ చేయాలి



## -కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 16(నిజం చెపుతాం)బస్వాపురం ప్రాజెక్టు పరిధిలో ముంపుకు గురవుతున్న లప్ప నాయక్ తండ ప్రజలకు రెండు సంవత్సరాల క్రితం కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం కోసం అయ్యే ఖర్చుకు ప్రభుత్వం సహకారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఆదివారం రోజున లప్ప నాయక్ తండ గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సర్వేలో పాల్గొన్న కల్లూరి మల్లేశం మాట్లాడుతూ...బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి గ్రామంలో ఉన్న 750 ఎకరాల భూమిని మరియు నివాస ప్రాంతాలను పూర్తిగా ప్రజలు ఇచ్చారని కానీ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట మీద లేదని గత రెండు సంవత్సరాల క్రితం ఇంటి స్థలాల కోసం ఫ్లాట్స్ చేసి నేటికీ పంపిణీ చేయలేదని విమర్శించారు. ఇంటి స్థలాలు పంపిణీ చేయక పోవడంతో ప్రభుత్వ మిచ్చిన డబ్బులు ఇప్పటికే ఖర్చు చేశారని సకాలంలో ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇస్తే ఈపాటికి నిర్మాణం అయ్యేదని తెలియజేశారు.నేటికీ గ్రామంలో 60 ఎకరాలకు నష్టపరిహారం పైసా అందలేదని ఇంకో 60 మందికి 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ పెండింగ్ లో ఉన్నదని,ఆరు కుటుంబాలకు ఏ విధమైన ప్యాకేజీ అందలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.నేటికి నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల ముందు లప్ప నాయక్ తండా ప్రజలకు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి,ప్రభుత్వ విప్, ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సర్వేలో నరేష్ నాయక్,నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్,అభిలాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకోట పేలుడు.. ఘటనా స్థలంలో సైన్యం బుల్లెట్లు..

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు. ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు. దీంతో భద్రతా బలగాలు వాడే బుల్లెట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై స్పష్టత కోసం స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# బాచుపల్లి లో కాకతీయ ఇండో గ్లోబల్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి, నవంబర్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - క%ఓ%కతీయ ఇండో గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన 12వ వార్షికోత్సవం బాచుపల్లి కాసాని గ్రౌండ్ లో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ఆలిండియా కాంగ్రెస్ కార్యదర్శి, ఒరిస్సా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ జెట్టి కుసుమ కుమార్, సినీ నటులు మాగంటి మురళీమోహన్ , సినీ నటులు రాజేంద్రప్రసాద్ , సినీ నిర్మాత బండ్ల గణేష్ , రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొల్లి మాధవి , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో నెంబర్ టి దశరథ జనార్ధన్ , కాసాని వీరేష్ ముదిరాజ్, బొల్లినేని సీనయ్య,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ తో కలిసి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ పాల్గొనడం జరిగినది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన వారికి అవార్డ్ లు అందించి వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న అతిరథమహారధులను వేదిక పైకి ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు ఇండో గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి శ్రీనివాస్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రోత్సాహక అవార్డులను అందించడం అభినందనీయం అని వారి ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ 12 వ వార్షికొత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాయక్రమం లో మియాపూర్ 108 డివిజన్ నుండి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్, పటాన్ చెరువు లింగంపల్లి చందానగర్ మియాపూర్ కమ్మ సంఘం ఉపాధ్యక్షులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ మెంబర్లు ఎం ఆర్ కే చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, రావెళ్ల శ్రీను చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, తులసి, బాలు, రాజేష్, అభిజిత్ ,సింహాచలం ,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో కాపు, మున్నూరు కాపు వనబోజనలు..

శేరిలింగంపల్లి,నవంబర్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ కాలనీ లో నిర్వహించిన కాపు మరియు మున్నూరుకాపు సంఘాల వన భోజనాలలో సుప్రజ గ్రూప్ చైర్మన్ టి. ప్రవీణ్ తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. వనబోజనాలు ఐక్యమత్యాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమంటోలు అందజేసారు. అనంతరం నిర్వాహకులు సాయిబాబా, ప్రవీణ్ లను మరియు కార్యక్రమంలో పాల్గొన్న




పలువురు కాపు మరియు మున్నూరు కాపు సభ్యులకు శాలువాతో సత్కరించారు.

# పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం) వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం పెద్దమందడి మండలంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెద్దమందడి మండల కేంద్రంలోనీ శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జ్ఞానేశ్వర్ గారి కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన గట్టు రత్నయ్య కుమారుడు వివాహానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# ఇరానీ చాయ్ హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామానికి చెందిన నరసింహ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ చాయ్ హెూటల్ ను ఆదివారం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరానీ డూడ్ చాయ్ హెూటల్ ప్రారంభించిన నరసింహ రెడ్డి గారిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)ఏదుల మండలం చీర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ సర్పంచ్ తల్లి నారమ్మ మృతి చెందడంతో ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 95 సంవత్సరాల వయసు గల నారమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు,యూత్ ప్రెసిడెంట్ మల్లేష్, సురేష్ గౌడ్,రాంచందర్, బంకల శేషయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)వనపర్తి కొత్త బస్టాండ్ వెనకాల ఇటీవల నూతనంగా నిర్మించిన పల్స్ ఆసుపత్రిని ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాసులుతో ఆస్పత్రి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యవృత్తి చాలా గొప్పదని వైద్యాన్ని వ్యాపారంగా చూడకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మైనార్టీ నాయకుడు రహీం ఆసుపత్రి వర్గాలు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మహబూబాబాద్, నవంబర్, 16,క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్) బ్రాహ్మణ పెల్లి గ్రామ శివారులో ఈరోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో భూక్య తారా చందు యొక్క వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని ఆడమనిషి చనిపోయి ఉండదని ఆమె యొక్క వయసు సుమారుగా 55 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్యన ఉంటుందని ఉంటుందని. అట్టి మృతురాలి వంటిపై క్రీం కలర్ నైటీ ధరించి ఉన్నదని .ఎత్తు 5 అడుగుల రెండు అంగుళాలు ఉన్నదని. చామన చాయ రంగులో ఉన్నదని. బ్రాహ్మణ పెల్లి లక్ష్మీపురం గ్రామపంచాయతీ కారోబార్ ముర్రి సాయి ఫిర్యాదు ఇవ్వగా రూరల్ ఎస్సై కె.రవి కిరణ్ కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు



## రెండు రోజుల్లో పదవీ విరమణ..

# ఇదే నా చివరి కార్యక్రమం



అమరావతి: భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం మంగళగిరిలో కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. మరో రెండు రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్నానని, సీజేఐగా ఇది తన చివరి కార్యక్రమం అని చెప్పారు. ఆయన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి అని, సీజేఐగా చివరి కార్యక్రమం కూడా ఏపీ రాజధాని అమరావతిలోనే కావడం విశేషం అన్నారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని, సాంఘిక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని సీజేఐ జస్టిస్ బీఆర్ గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ అంబేద్కర్ చేసిన ప్రసంగం ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఓ స్థిర పత్రంగా భావించలేదని, కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారు. అంశం ప్రాధాన్యతను బట్టి రాజ్యాంగ సవరణ విధానాలను అంబేద్కర్ ఏర్పాటు చేశారని, కొన్ని అంశాల్లో రాజ్యాంగం సవరణ సులభం.. మరికొన్ని అంశాల్లో అది చాలా కఠినం అని సీజేఐ జస్టిస్ తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి రాజ్యాంగ సవరణ జరిగిందని, రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీంకోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడిందన్నారు. కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే భావనను తీసుకొచ్చింది. దీంతో రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీం చెప్పినట్లు ఆయన వెల్లడించారు. 1975 వరకూ ఆదేశిక సూత్రాలకంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేదన్నారు. కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతో పాలు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కిందని జస్టిస్ బీఆర్ గవాయ్ వివరించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జీల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రీమిలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయం వ్యక్తం చేశారు. బడుగు వర్గాలకు, మహిళలకు విద్య అందించేందుకు జ్యోతి బాపులే, సావిత్రి బాయిపులే కృషి చేశారు. జ్యోతి బాపులేను అంబేద్కర్ తన గురువుగా భావించేవారని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

# ఆర్మూర్ కల్లు డిపోలో హైడ్రామా!

**యాజమాన్యం బంధువుకు మూడవ డిపో అధ్యక్ష పీఠం**

**ఫిర్యాదుల అస్త్రంతో డైరెక్టర్లకు చెక్ పెట్టిన ఉన్నతాధికారి!**

**కార్మికుల రూ.3 కోట్ల లావాదేవీల సంగతేంటి?**

**రూ.50లక్షల బకాయిల కథేంటి?**

**సొసైటీ సభ్యుల్లో ఆందోళన**

నిజామాబాద్, నవంబర్ 15 : నిజామాబాద్ నగరంలోని మూడవ కల్లు డిపో సొసైటీ వ్యవహారం మరోసారి ముదిరింది. కార్మికులు, సభ్యులకు చెల్లించాల్సిన సుమారు రూ.3 కోట్ల వ్యాపార లావాదేవీల విషయం, రూ.50 లక్షల కార్మికుల బకాయిల వివాదం ఇంకా కొలిక్కి రాకముందే, సొసైటీ అధ్యక్షుడి ఎన్నిక తీవ్ర నాటకీయ పరిణామా ల మధ్య ముగిసింది. స్వయంగా ఓ ఎక్సైజ్ ఉన్నతాధికారే రంగంలోకి దిగి, డైరెక్టర్లను బెదిరించినట్టుగా వ్యవహరించి, చివరికి యాజమాన్యం బంధువునే తాత్కాలిక అధ్యక్షుడిగా ఎంపిక చేసేలా చక్రం తిప్పడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అధికారి ఆధ్వర్యంలో ఎన్నికల డ్రామాశనివారం ఎక్సైజ్ ఉన్నతాధికారి సమక్షంలో డిపో డైరెక్టర్ల సమావేశం జరిగింది. వాస్తవానికి సొసైటీపై వచ్చిన పలు ఫిర్యాదులపై విచారణకు ఈ సమా వేశం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. అయితే, సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే అసలు కథ మొదలైంది. సదరు ఉన్నతాధికారి, సొసైటీలోని 8 మంది డైరెక్టర్లలో 5 మందిపై వచ్చిన ఫిర్యాదులను ఒక్కొక్కటిగా చదివి వినిపించారు'నేను అనుకుంటే మీరు డైరెక్టర్లుగా ఉండరు, కానీ వదిలిపెడుతున్నా. ఎందుకంటే మీ యజమానులతో నాకు మంచి సంబంధాలున్నాయి" అంటూ, వచ్చిన ఫిర్యాదులను పక్కన పెట్టేస్తున్నా' అని అధికారి చెప్పడంతో డైరెక్టర్లంతా తెల్లమొహాలు వేశారు. ఒక్కో డైరెక్టర్‌కు ఉన్న మైనస్ పాయింట్లను ఎత్తి చూపు తూ, వారిని పూర్తిగా నిశ్శబ్దంలోకి నెట్టినట్టు సమాచారం. అనంతరం, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, యాజమాన్యం కుటుంబానికి చెందిన బంధువు పేరును తాత్కాలిక అధ్యక్షుడిగా సదరు అధికారే ప్రతిపాదించిన ట్టుగా చెప్పించారు. ఈ అనూహ్య పరిణామంతో అక్కడున్న డైరెక్టర్లు నోరు వెల్లబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫిర్యాదుల అస్త్రంతో నోరు మూయించడంతో, వారం తా మౌనంగా ఆమోదం తెలపాల్సి వచ్చింది. వెంటనే, అక్కడే ఉన్న కోపరేటివ్ ఇన్‌స్పెక్టర్‌ను పిలిచి, సమావేశ తీర్మానం రాయాలని అధికారి ఆదేశించడం, ఆ ఉద్యోగి చకచకా రాసివ్వడం అంతా క్షణాల్లో జరిగిపోయింది. బకాయిలు చెల్లించేదెప్పుడు? అసలు సమస్య అయిన కార్మికులు, సభ్యు ల రూ.50లక్షల బకాయిల చెల్లింపు అంశం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. అధికారులు గతంలో చెప్పినట్టుగానే, యాజమాన్యం రూ.3 కోట్ల వ్యాపార లావాదేవీల లెక్కలు చెప్పి, రూ.50లక్షల బకాయిలు చెల్లించిన తర్వాతనే లైసెన్స్ రెన్యువల్ చేస్తారా? లేదా, బకాయిలు చెల్లించకముందే, ఈ కొత్త అధ్యక్షుడి ఆధ్వర్యంలో రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేస్తారా?ఒక వేళ రూ.కోట్ల లెక్కలు, కార్మికుల రూ.50లక్షల బకాయిలు చెల్లించకముందే లైసెన్స్ రెన్యువల్ జరిగితే, ఎక్సైజ్ అధికారులు డిపో యాజమాన్యం ప్రలోభాలకు పూర్తిగా లొంగిపోయి నట్టేనని కార్మిక సంఘాలు, సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నాటకీయ పరిణామాలన్నీ చూస్తుంటే, బకాయిల చెల్లింపు వ్యవహారం పక్కదారి పట్టి, యాజమాన్యానికి లైన్ క్లియర్ చేసేందుకే ఇదంతా జరిగిందని తెలుస్తున్నది. ప్రణాళిక ప్రకారమే ఇదంతా?గత కొంతకాలంగా ఈ డిపో లైసెన్స్ రెన్యువల్ వ్యవహారం పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. కార్మికులకు, సభ్యులకు చెల్లించాల్సిన రూ.50 లక్షల బకాయిలు, సుమారు రూ.3 కోట్ల లావాదేవీల లెక్కలు క్లియర్ చేసిన తర్వాతే రెన్యువల్ ప్రక్రియ చూస్తామని ఇదే ఎక్సైజ్ అధికారులు గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. ఈ బకాయిల చెల్లింపు వ్యవహారంపై గతంలో పలు కథనాలు కూడా వెలువడ్డాయి. అయితే బకాయిలు చెల్లించాకే రెన్యువల్, రూ.3కోట్ల లెక్కలు చెప్పాకే రెన్యువల్ అని చెప్పిన అధికారులే.. ఇప్పుడు హఠాత్తుగా యాజమా న్యానికి అనుకూలంగా బంధువుకు అధ్యక్ష పదవి కట్టబెట్టడం వెనుక పెద్ద ప్రణాళికే ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఇది లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియలో యాజమాన్యానికి ఒక అడుగు క్లియర్ చేసినట్టుగా భావిస్తున్నారు. బకాయిల చెల్లింపు విషయాన్ని పక్కనపెట్టి, యాజమాన్యం బంధువుకు అధ్యక్ష పదవి దగ్గరుండి ఇప్పించడం పలు అనుమానాలకు తావిస్తోంది.